స్థూలమైన వాహనానికి శక్తిశాలి బ్రేక్ ఉంటుంది కదా దాని ద్వారా ఒక సెకనులో వాహనాన్ని ఎక్కడ కావాలంటే అక్కడ ఆపవచ్చు, ఎటువైపుకి కావాలంటే అటువైపుకి తీసుకువెళ్ళవచ్చు. స్వయంలో ఈ శక్తిని అనుభవం చేసుకుంటున్నారా లేక ఏకాగ్రం అవ్వటంలో సమయం పడుతుందా? లేక వ్యర్ధం నుండి సమర్ధంలోకి బుద్ధిని స్థిరం చేయడానికి శ్రమ అనిపిస్తుందా? ఒకవేళ సమయం పడుతుంది లేక శ్రమ అనిపిస్తుంది అంటే ఈ రెండు శక్తులు లోపంగా ఉన్నట్లుగా అర్ధం చేసుకోండి. సంగమయుగీ బ్రాహ్మణజీవితం యొక్క విశేషతయే - సారరూపంలో స్థితులై సదా సుఖం, శాంతి, సంతోషం, జ్ఞానం, ఆనందం యొక్క ఊయలలో ఊగటం. సర్వప్రాప్తుల యొక్క సంపన్న స్వరూపం యొక్క అవినాశి నషాలో స్థితులవ్వండి. సదా ముఖంలో ప్రాప్తియే ప్రాప్తి, సంపన్నస్థితి యొక్క మెరుపు మరియు నిశ్చయం కనిపించాలి. స్థూలధనంతో సంపన్నంగా ఉండే, వినాశిరాజ్యం చేసే రాజులలో కూడా ద్వాపరయుగం ఆది నుండి ఆ మెరుపు కనిపించేది. ఇదయితే అవినాశి ప్రాప్తి. కనుక ఈ ఆత్మిక మెరుపు మరియు ముఖంలో ఎంతగా కనిపించాలి! ఇలా అనుభవం చేసుకుంటున్నారా? లేక కేవలం అనుభవం విని సంతోషపడుతున్నారా? పాండవసేన విశేషమైనవారు కదా! పాండవసేనను చూసి చాలా సంతోషిస్తున్నారు కానీ పాండవుల యొక్క విశేషత సదా శక్తివంతంగా చూపిస్తారు, బలహీనంగా కాదు. మీ స్మృతిచిహ్న చిత్రం చూసారు కదా! చిత్రంలో కూడా మహావీరులుగా చూపిస్తారు కదా! కనుక బాప్‌దాదా కూడా పాండవులను విశేషరూపంతో, సదా విజయీగా, సదా బాబాకి సహయోగిగా అంటే పాండవపతికి సహయోగిగా, బాబా సమానంగా మాస్టర్‌సర్వశక్తివాన్ స్థితిలో సదా ఉండాలి అని ఇదే విశేష స్మృతి యొక్క వరదానం ఇస్తున్నారు. భలే క్రొత్తవారు కూడా వచ్చారు కానీ కల్పపూర్వం యొక్క అధికారి ఆత్మలు అందువలన సదా మీ యొక్క సంపూర్ణ అధికారాన్ని పొందవలసిందే - ఈ నిశ్చయం మరియు నషాలో సదా ఉండండి. అర్ధమైందా!

సదా సెకనులో బుద్ధిని ఏకాగ్రం చేసి సర్వప్రాప్తులను అనుభవం చేసుకుని, సదా సర్వప్రాప్తులను సమయానుసారం ప్రయోగంలోకి తీసుకువస్తూ, సదా ఒకే బాబాలో మొత్తం ప్రపంచాన్ని అనుభవం చేసుకునేవారికి, ఈవిధమైన సంపన్న మరియు సమానమైన శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగం యొక్క శ్రేష్ఠఫలం తినటం ద్వారా సర్వప్రాప్తులు లభిస్తాయి ....... 19-4-83

కర్మయోగం యొక్క శిక్షణ ఇచ్చేటువంటి, సర్వస్నేహి బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన యొక్క సర్వస్నేహి పిల్లలకు స్నేహం యొక్క బదులు ఇచ్చేటందుకు, కలయిక జరుపుకునేటందుకు, స్నేహానికి ప్రత్యక్షఫలం ఇచ్చేటందుకు, స్నేహం యొక్క శ్రేష్ఠభావనకు ఫలం ఇచ్చేటందుకు పిల్లల సంఘటనలోకి వచ్చారు. భక్తిలో కూడా స్నేహం మరియు భావన భక్తి ఆత్మ రూపంలోనే ఉండేది. భక్తి రూపంలో భక్తి ఉండేది కానీ శక్తి లేదు. స్నేహం ఉండేది కానీ గుర్తింపు మరియు సంబంధం శ్రేష్ఠంగా లేదు. భావన ఉండేది కానీ అల్పకాలిక కోరికతో నిండిన భావన ఉండేది. ఇప్పుడు కూడా స్నేహం మరియు భావన ఉంది కానీ సమీప సంబంధం ఆధారంగా


Created by Universal Document Converter

స్నేహం ఉంది. అధికారిస్థితి యొక్క శక్తి, అనుభవమనే అధికారం యొక్క శ్రేష్టభావన ఉంది. బికారీస్థితి యొక్క భావన మారిపోయి, సంబంధం మారిపోయి అధికారిస్థితి యొక్క నిశ్చయం మరియు నషా వచ్చింది. సేవా భావన కలిగిన శ్రేష్టాత్మలకు సదా శ్రేష్ట ప్రాప్తి యొక్క ప్రత్యక్షఫలం లభించింది. అందరు ప్రత్యక్షఫలం యొక్క అనుభవీ ఆత్మలేనా? ప్రత్యక్షఫలం రుచి చూసారా? ఇతర ఫలాలైతే సత్యయుగంలో కూడా లభిస్తాయి మరియు ఇప్పుడు కలియుగంలో కూడా చాలా ఫలాలు తిన్నారు కానీ సంగమయుగం యొక్క ప్రభుఫలం ప్రత్యక్షఫలం ఒకవేళ ఈ ఫలాన్ని ఇప్పుడు తినకపోతే మొత్తం కల్పంలో ఎప్పుడు తినలేరు. బాప్‌దాదా పిల్లలందరినీ అడుగుతున్నారు – ప్రభు ఫలం, అవినాశి ఫలం, సర్వశక్తులు, సర్వ సంబంధాల స్నేహం యొక్క రసంతో నిండిన ఫలం తిన్నారా? అందరు తిన్నారా లేక ఎవరైనా ఉండిపోయారా? ఇది ఈశ్వరీయ గారడీ ఫలం. ఈ ఫలం తినటం ద్వారా లోహం నుండి బంగారం కంటే ఎక్కువగా విలువైన వజ్రంగా అయిపోతారు. ఈ ఫలం ద్వారా ఏ సంకల్పం చేస్తే అది ప్రాప్తిస్తుంది. అవినాశి ఫలం మరియు అవినాశి ప్రాప్తి. ఇలాంటి ప్రత్యక్షఫలం తినేవారే మాయా రోగం నుండి ఆరోగ్యంగా ఉంటారు. దు:ఖం, అశాంతి నుండి, సర్వ విఘ్నాల నుండి దూరంగా ఉండే అమరఫలం లభించింది కదా! బాబా వారిగా అయ్యారు మరియు అటువంటి శ్రేష్టఫలాన్ని పొందారు.

ఈరోజు బాప్‌దాదా విశేషంగా పాండవసేనను చూసి సంతోషిస్తున్నారు. బ్రహ్మాబాబా యొక్క సహయోగులు. సహయోగులతో పార్టీకి వెళ్తారు, పిక్‌నిక్ జరుపుకుంటారు. ఈరోజు ఈ ప్రభుఫలం యొక్క పిక్‌నిక్ జరుపుతున్నారు. లక్ష్మీ, నారాయణులు కూడా ఈవిధమైన పిక్‌నిక్ చేసుకోరు. బ్రహ్మాబాబా మరియు బ్రాహ్మణుల అలౌకిక పిక్నిక్. బాబా సహయోగులను చూసి సంతోషిస్తున్నారు. ప్రతి అడుగులో తండ్రిని అనుసరించే సమాన సాతీ అంటే సహయోగులు అవ్వాలి. ఈవిధమైన సహయోగులేనా లేక ఏమి చేయము, ఎలా చేయము అని ఆలోచిస్తున్నారా? ఆలోచించేవారా లేక సమానంగా అయ్యేవారా? సెకనులో వ్యాపారం చేసేవారా లేక ఇప్పుడు కూడా ఆలోచించడానికి సమయం కావాలా? వ్యాపారం చేసి వచ్చారా లేక వ్యాపారం చేయడానికి వచ్చారా? పర్మిషన్ ఎవరికి లభించింది, అందరు ఫారం నింపారా? లేక చిన్న చిన్న అక్కయ్యలకు ఏవోక విషయాలు చెప్పేసి వచ్చేసారా? ఇలా చాలా మధురాతి మధురమైన విషయాలు చెప్తున్నారు. బాప్‌దాదా దగ్గరికి అందరి మనస్సు యొక్క స్వచ్ఛత మరియు చతురత రెండింటి విషయాలు చేరుకుంటున్నాయి. నియమప్రకారం వ్యాపారం చేసి రావాలి కానీ మధువనానికి కొంతమంది వ్యాపారం చేసి రావడానికి బదులు ఇక్కడికి వచ్చి వ్యాపారం చేస్తున్నారు. అందువలనే బాప్‌దాదా సంఖ్యలో లక్షణాలు కలిగిన వారిని చూస్తున్నారు. సంఖ్య యొక్క విశేషత వేరు మరియు లక్షణాలు కలిగిన వారి విశేషత వేరు. ఇద్దరు కావాలి. పుష్పగుచ్ఛాన్ని రకరకాలైన రంగు, రూపం కలిగిన పుష్పాలతో అలంకరిస్తారు. ఆకులు లేకుండా పుష్పగుచ్ఛం శోభించదు. కనుక బాప్‌దాదా ఇంటికి అందరు అలంకారమే. అందరి నోటి నుండి “బాబా” అనే మాట అయితే వస్తుంది కదా! పిల్లలు ఇంటికి శృంగారం. ఇప్పుడు కూడా ఈ ఓంశాంతి భవనం యొక్క హాల్ మీరందరు రావటంతోనే అదంగా ఉంది కదా! కనుక ఇంటికి శృంగారం, బాబాకి శృంగారం అయ్యి సదా మెరుస్తూ ఉండండి. సంఖ్య నుండి లక్షణాల కలిగిన వారిని తయారుచేయటంలో పరివర్తన అయిపోండి. అర్ధమైందా! ఈరోజు కేవలం కలుసుకునే రోజు అయినప్పటికీ బ్రహ్మాబాబాకు సహయోగులు ఇష్టమనిపించారు

Created by Universal Document Converter

అందువలనే పిక్‌నిక్ చేసుకున్నారు. సదా ప్రభుఫలం తినే అధికారులకు, సదా బ్రహ్మాబాబా సమానంగా సెకనులో వ్యాపారం చేసేవారికి, ప్రతి కర్మలో కర్మయోగి, బ్రహ్మాబాబాను అనుసరించేవారికి, ఈవిధంగా బాబా సమానమైన విశేషాత్మలకు, నలువైపుల ఉన్న సంఖ్యకు మరియు లక్షణాలు కలిగిన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగీ మర్యాదలపై నడవడమే పురుషోత్తములుగా అవ్వటం ...... 21-4-83

సదా ఆత్మిక స్థితిలో స్థితులు చేసేటువంటి, సమర్ధస్థితి యొక్క హంసాసనంపై స్థితులు చేసే త్రికాలదర్శి బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా మర్యాదా పురుషోత్తమ పిల్లలందరినీ చూస్తున్నారు. సంగమయుగం యొక్క మర్యాదలే పురుషోత్తములుగా చేస్తాయి. అందువలనే మర్యాదా పురుషోత్తములు అంటారు. ఈ తమోగుణి మనుష్యాత్మల నుండి మరియు తమోగుణి ప్రకృతి యొక్క వాయుమండలం మరియు తరంగాల నుండి రక్షించుకునే సహజసాధనం - ఈ మర్యాదలు. మర్యాదలలో ఉండేవారు సదా శ్రమ నుండి రక్షంచబడతారు. మర్యాదల యొక్క రేఖ నుండి సంకల్పంలో, మాటలో, కర్మలో బయటికి వచ్చినప్పుడే శ్రమ చేయవలసి వస్తుంది. ప్రతి అడుగు కొరకు బాప్‌దాదా నుండి మర్యాదలు లభించాయి. అలా అడుగు వేయటం ద్వారా స్వతహాగానే మర్యాదా పురుషోత్తములుగా అవుతారు. అమృతవేళ నుండి రాత్రి వరకు మర్యాదపూర్వక జీవితం గురించి బాగా తెలుసు. ఆవిధంగా నడుచుకోవడమే పురుషోత్తములుగా అవ్వటం. పురుషోత్తములు అంటే సాధారణ పురుషులు కంటే ఉత్తములు. శ్రేష్టాత్మలైన మీ యొక్క మొదటి విషయం - స్మృతి ఉత్తమంగా ఉందా? అని పరిశీలన చేసుకోండి. స్మృతి ఉత్తమంగా ఉంటే వృత్తి మరియు దృష్టి, స్థితి స్వతహాగానే శ్రేష్టంగా ఉంటాయి. స్మృతిలో మర్యాదరేఖ తెలుసా? నేను కూడా శ్రేష్టాత్మ మరియు అందరు ఒకే శ్రేష్ట బాబా యొక్క శ్రేష్టాత్మలు. రకరకాల ఆత్మలు, రకరకాల పాత్రలు అభినయిస్తున్నారు ఈ మొదటి పాఠం స్వతహాగా స్మృతి స్వరూపంగా ఉండాలి. దేహాన్ని చూస్తూ కూడా ఆత్మను చూడాలి. ఈ సమర్ధ స్మృతి ప్రతి సెకను స్మృతిలోకి వస్తే స్మృతిస్వరూపంగా అయిపోతారు. నేను కూడా ఆత్మ, వీరు కూడా ఆత్మ అని కేవలం స్మరణ చేయటం కాదు కానీ నేను కూడా ఆత్మనే, వీరు కూడా ఆత్మే అని అనుభవం చేసుకోవాలి. ఈ మొదటి స్మృతి యొక్క మర్యాదయే స్వయాన్ని సదా నిర్విఘ్నంగా చేస్తుంది మరియు ఇతరులకు కూడా ఈ శ్రేష్టస్మృతి యొక్క, సమర్ధ స్వరూపం యొక్క తరంగాలు వ్యాపింపచేయడానికి నిమిత్తంగా అవుతుంది దీని ద్వారా ఇతరులు కూడా నిర్విఘ్నంగా అవుతారు.

పాండవులు కలయిక జరుపుకునేటందుకు వచ్చారు కానీ కలయికతో పాటు వెనువెంట మొదటి మర్యాదారేఖకు పునాది అయిన "స్మృతిభవ" యొక్క వరదానాన్ని సదా వెంట తీసుకువెళ్ళాలి. స్మృతిభవయే సమర్ధభవ. ఏదైతే విన్నారో దాని సారం ఏమి తీసుకువెళ్తారు? స్మృతిభవగా అవ్వటమే సారం. ఈ వరదానాన్ని సదా అమృతవేళ రివైజ్ చేసుకోవాలి. ప్రతి కార్యం చేసేముందు ఈ


Created by Universal Document Converter